


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
ఏప్రిల్ 21, 2025

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-



## జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. వరద బీభత్సంతో భయానక వాతావరణం

## నేడే సతీసమేతంగా జె.డి.వాన్స్ రాక



# హైదరాబాద్‌లో ఎకో టౌన్!

### కిటాక్యుషు-హైదరాబాద్ మధ్య సిస్టర్ సిటీ ఒప్పందంపై చర్చ

### వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణలో సహకారం..

### సర్క్యులర్ ఎకానమీ కార్యకలాపాల్లో కూడా..

### జపాన్ కంపెనీలతో సీఎం రేవంత్ బృందం ఎల్‌ఓఐ ఒప్పందం



హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ఎకో టౌన్ ఏర్పాటు, అలాగే సర్క్యులర్ ఎకానమీ, వ్యర్థాల నిర్వహణ, రీసైక్లింగ్, పర్యావరణ పునరుద్ధరణ వంటి రంగాల్లో సహకారం కోసం ప్రముఖ జపనీస్ ఎకో టౌన్ కంపెనీలతో రాష్ట్ర ప్రభుత్వం లెటర్ ఆఫ్ ఇంటెంట్ (ఎల్‌ఓఐ) రూపంలో ప్రాథమిక ఒప్పందం కుదుర్చుకుంది. ఈఎక్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, పీ9 ఎల్‌ఎల్‌సీ, నిప్పన్ స్టీల్ ఇంజనీరింగ్, న్యూ కెమికల్ ట్రేడింగ్, అమిటా హోల్డింగ్స్ వంటి కంపెనీలు వీటిల్లో ఉన్నాయి. సీఎం ఎ.రేవంత్‌రెడ్డి నేతృత్వంలో జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ రైజింగ్ బృందం ఆదివారం అక్కడి కిటాక్యుషు నగరాన్ని సందర్శించి ఈ మేరకు పలు కీలక ఒప్పందాలు చేసుకుంది. హైదరాబాద్, కిటాక్యుషు నగరాల మధ్య బలమైన బంధానికి ఈ ఒప్పందాలు నిదర్శనమని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. రెండు నగరాల మధ్య పరస్పర సహకారం కోసం మేయర్ కజుషియా టేకుచి ఆలోచన మేరకు 'సిస్టర్ సిటీ'ఒప్పందం చేసే అంశాన్ని తప్పనిసరిగా పరిశీలిస్తామని రేవంత్ హామీ ఇచ్చారు. సత్వర అభివృద్ధి, ఉద్యోగాల కల్పన, సంపద సృష్టి, పర్యావరణ పరిరక్షణ పట్ల

(మిగతా 2వ పేజీలో)


# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు

### 75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ

### ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు

### తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన

### ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుద్ఘాటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు.

# టీజీఎస్ ఆర్టీసీలో తొలిసారి పూర్తిస్థాయి నియామకాలు

### ఎస్సీ వర్గీకరణ పూర్తవటంతో మార్గం సుగమం

### నియామక సంస్థలకు బాధ్యత అప్పగింత

### త్వరలో అందుబాటులోకి 2 వేల మంది కొత్త డ్రైవర్లు!




హైదరాబాద్: తెలంగాణ ఆర్టీసీలో తొలి నియామక ప్రక్రియకు రంగం సిద్ధమైంది. ఉమ్మడి రాష్ట్రంలో 2012లో చివరిసారి వివిధ కేటగిరీల్లో నియమకాలు జరిగాయి. ఆ తర్వాత మళ్లీ ఇప్పటివరకు పోస్టుల భర్తీ జరగలేదు. సుదీర్ఘ విరామం తర్వాత ఇప్పుడు ఏకంగా 3,038 పోస్టుల భర్తీకి కసరత్తు మొదలైంది. ఇప్పటివరకు ఆర్టీసీలో ఉద్యోగాల భర్తీని సంస్థే చేపట్టే విధానం ఉండేది. తొలిసారి నియామక సంస్థలకు ప్రభుత్వం ఈ బాధ్యత అప్పగించింది. టీజీపీఎస్సీ, పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు, మెడికల్ రిక్రూట్‌మెంట్ బోర్డులు కేటగిరీల ప్రకారం నియామక ప్రక్రియలను చేపట్టనున్నాయి. తెలంగాణ ఆర్టీసీలో ప్రసుతం చాలా పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ప్రతినెలా సగటున 200 మంది రిటైర్ అవుతుండటంతో ఖాళీల సంఖ్య ఎప్పటికప్పుడు పెరుగుతోంది. దీంతో ఉన్న సిబ్బందిపై పనిభారం పెరుగుతోంది. ఈ నేపథ్యంలో ఖాళీల భర్తీ చేపట్టాలని ఏడెనిమిది నెలల క్రితమే ఆర్టీసీ

(మిగతా 2వ పేజీలో)



# కేసీఆర్ మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం

### బీఆర్ఎస్ ఓటమితో తెలంగాణనే ఎక్కువ నష్టపోయింది

### దేశంలో మత పిచ్చతో బీజేపీ రాజకీయాలు: కేటీఆర్

హైదరాబాద్/ అత్తాపూర్: కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవటం తెలంగాణ సమాజానికి చారిత్రక అవసరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నా రు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవలసిన బాధ్యత తెలంగాణ సమాజంపైనే ఉందని తెలిపారు. ఏప్రిల్ 27న వరంగల్‌లో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభ కు తరలివచ్చి కేసీఆర్‌కు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో ఆదివారం రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో అత్తాపూర్ డివిజన్‌కు చెందిన పలువురు నేతలు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పదేళ్లపాటు కేసీఆర్ అభివృద్ధి చేసిన రాష్ట్రాన్ని కాంగ్రెస్ మళ్లీ వెనక్కు తీసుకెళ్తోందని

(మిగతా 2వ పేజీలో)

వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

విలేకరులుగా
పనిచేయాలనుకుంటున్న వారికి
ఇదే మా ఆహ్వానం

హైదరాబాద్ కేంద్రంగా వెలువడుతున్న
వార్తా మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో
జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాలవారిగా
పనిచేయాలని ఆసక్తి ఉన్న
విలేకరులకు ఇదే మా ఆహ్వానం

గణేష్ సాగర్
నెట్ వర్క్ ఇంచార్జ్
Cell : 919908710655

# హైదరాబాద్‌లో ఎకో టౌన్!

తామే నిబద్ధతతో పనిచేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎకో టౌన్ ఏర్పాటుకు కలిసి పనిచేయనుండడంపై ఆనందం వ్యక్తం చేశారు. 'రెండు నగరాలు, సమాజాల మధ్య వారధి నిర్మించడానికి మనం చేతులు కలిపాం. ఇది భవిష్యత్తు తరాలకు ప్రయోజనకరం. స్వచ్ఛత, పచ్చదనం, సుస్థిరత, సర్క్యులర్ ఎకనామీ మన ఉమ్మడి లక్ష్యాలు. చిత్తశుద్ధితో చేసే ఆవిష్కరణలతో ఏం సాధించగలమో మీ పర్యావరణహిత నగరం చూస్తే అర్థం అవుతోంది. హైదరాబాద్ నగరంలో సున్నా స్థాయి కర్బన ఉద్గారాల (నెట్ జీరో)తో ఫ్యూచర్ సిటీని ఇదే తరహాలో నిర్మించాలని కోరుకుంటున్నా..'అని సీఎం తెలిపారు. గ్రీన్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టులకు సహకారం అందించాలని కోరారు. మెట్రో రైలు, ఫ్యూచర్ సిటీ, ఆర్ఆర్ఆర్, రేడియల్ రోడ్లు, మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు.

**విమాన సేవలు ప్రారంభించాలి**

హైదరాబాద్–కిటాక్యుషు నగరాల మధ్య నేరుగా విమాన సేవలను ప్రారంభించాలని అక్కడి మేయర్ చేసిన విజ్ఞప్తిని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని సీఎం రేవంత్ హామీ ఇచ్చారు. జపనీస్ భాష పాఠశాలను హైదారాబద్‌లో స్థాపించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. నైపుణ్యం కలిగిన యువతను తమకు అందించాలని, అక్కడి మేయర్ కోరడంతో సీఎం ఈ మేరకు సూచన చేశారు. మా వద్ద నైపుణ్యం కలిగిన వారు ఉన్నారు. వారికి జపనీస్ భాష నేర్పిస్తే మీ అవసరాలు తీరుతాయి..'అని చెప్పారు. రెండు పక్షాల మధ్య జరిగిన ఒప్పందాలను నిర్దిష్ట గడువుల్లోగా అమలు చేసేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై నిరంతరం చర్చించాలని, సంప్రదింపులతో పురోగతి సాధించాలని నిర్ణయం తీసుకున్నారు.

**కలిసి పనిచేస్తాం: కిటాక్యుషు మేయర్**

రేవంత్ బృందం అంతకుముందు ఓసిన్%–%ఓసాకా ప్రాంతం నుంచి కిటాక్యుషు నగరానికి బుల్లెట్ ట్రైన్‌లో చేరుకుంది. చారిత్రాత్మక కోకుర క్యాజిల్ వద్ద నగర మేయర్ కజ్హయా టేకుచి వారికి సాంప్రదాయ స్వాగతం పలికారు. సమురాయ్ ఖడ్గ వీరులు, టైకో



డ్రమ్ బృందాల సభ్యులు ఆటపాటలతో అలరించారు. ఒకప్పుడు ప్రపంచంలోని అత్యంత కాలుష్యకారక నగరాల్లో ఒకటిగా కిటాక్యుషు ఉంది. అదే ఇప్పుడు అత్యంత స్వచ్ఛమైన నగరాల్లో ఒకటిగా ఉంది. ఈ అంశాన్ని మేయర్ టేకుచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కిటాక్యుషు ప్రభుత్వం ..తెలంగాణ, హైదరాబాద్‌తో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉందని ప్రకటించారు. కాగా రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు వివరించారు. కిటాక్యుషు నగరంలో ఒకప్పుడు అత్యంత కల్తమైన మురాసకి నదిని అత్యంత స్వచ్ఛమైన నదిగా పునరుద్ధరించారు. దీని అధ్యయనంలో భాగంగా సీఎం బృందం ఓ మ్యూజియాన్ని సందర్శించింది. నడక ద్వారా నదీ తీరాన్ని పరిశీలించింది.

# క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

మేడ్చల్ జిల్లా: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. రాంపల్లి దాయరలో క్రికెట్ ఆడుతూ క్రికెట్ గ్రౌండ్‌లోనే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. క్రికెట్ ఆడుతూ గ్రౌండ్‌లోనే కుప్పకూలిపోయాడు. మృతుడిని ఓల్డ్ బోయినపల్లి చెందిన ప్రణీత్(32)గా గుర్తించారు. మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది. గత వారం రోజుల క్రితం కూడా రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ప్రశాంత్‌కు శనివారం ఫిట్స్ రావడంతో అంబులెన్స్‌లో సిరిసిల్లలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న ప్రశాంత్ గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఇటీవలే కొన్నిరోజుల క్రితం...గుజరాత్‌లో ఓ ఎనిమిదేళ్ల బాలిక తరగతి గది కారిడార్‌లో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో విగతజీవిలా కిందకు వాలిపోవడం స్కూల్ సీసీటీవీలో రికార్డయింది. కాగా, ఈ మధ్యకాలంలో గుండెపోటుతో హఠాత్ మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నా%–%పెద్దా, పురుషులు%–%మహిళలు, ధనవంతుడు%–%పేదవాడు అనే తారతమ్యాలు, వయసు తేడాలు లేకుండా ఏడెనిమిదేళ్ల లోపు చిన్న పిల్లలు మొదలు 18%–%25 ఏళ్ల మధ్య యువజనులు, శారీరకంగా ధృడంగా ఉండే రాజకీయవేత్తలు, కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, అప్పటిదాకా ఎలాంటి గుండెజబ్బు ఆనవాళ్లు లేనివారు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్, కార్డియక్ ఫెయిల్యూర్లతో నేలకొరుగుతున్నారు.



# నేడే సతీసమేతంగా జె.డి.వాన్స్ రాక

**భారత్‌లో నాలుగు రోజులపాటు పర్యటించబోతున్న అమెరికా ఉపాధ్యక్షుడు**

**నేడు ప్రధాని నరేంద్రమోదీతో ద్వైపాక్షిక సమావేశం**

**భారత్-అమెరికా సంబంధాలు, వాణిజ్య ఒప్పందంపై చర్చించే అవకాశం**

**వాన్స్ దంపతులకు విందు ఇవ్వనున్న ప్రధానమంత్రి**



న్యూఢిల్లీ: అమెరికా ఉపాధ్యక్షుడు జె.డి.వాన్స్ సతీసమేతంగా భారత పర్యటనకు రాబోతున్నారు. భార్య ఉషా చిలుకూరి, ముగ్గురు పిల్లలు ఇవాన్, వివేక్, మిరాబెల్‌తో కలిసి ఆయన సోమవారం ఇటలీ నుంచి ఢిల్లీకి చేరుకుంటారు. దేశంలో మొత్తం నాలుగు రోజులపాటు పర్యటిస్తారు. అమెరికా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వాన్స్ దంపతులు ఇండియాకు వస్తుండడం ఇదే మొదటిసారి. ఉషా చిలుకూరి తెలుగు మూలాలున్న అమెరికా మహిళ అనే సంగతి తెలిసిందే. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశ ఉత్పత్తులపై 26 శాతం ప్రతీకార సుంకాలు విధించడం, తర్వాత 90 రోజులపాటు వాయిదా వంటి పరిణామాల నేపథ్యంలో జె.డి.వాన్స్ ఇండియా పర్యటన ఎనలేని ప్రాధాన్యం సంతరించుకుంది. భారత ప్రధాని మోదీతో ఆయన భేటీ కాబోతున్నారు. ద్వైపాక్షిక, వాణిజ్య అంశాలపై ఇరువురు నేతలు చర్చించబోతున్నారు.

**వ్యాపారం, వాణిజ్యం, టారిఫ్‌లు, ప్రాంతీయ భద్రత**

వాన్స్ దంపతులకు ప్రధాని మోదీ ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో సోమవారం సాయంత్రం విందు ఇవ్వనున్నారు. అంతకంటే ముందు ఇరువురు నేతలు సమావేశమవుతారు. అమెరికా%–%భారత్ మధ్య వ్యూహాత్మక ద్వైపాక్షిక సంబంధాల బలోపేతమే లక్ష్యంగా చర్చలు జరుగుతాయని సమాచారం. ఇరు దేశాల నడుమ సంబంధాల పురోగతిని వారు సమీక్షిస్తారు. సంబంధాలను మరింత మెరుగుపర్చుకోవడానికి అందుబాటులో ఉన్న అవకాశాలపై సంప్రదింపులు జరుపుతారు. వ్యాపారం, వాణిజ్యం, టారిఫ్‌లు, ప్రాంతీయ భద్రత వంటి కీలక అంశాలు ప్రస్తావనకు రానున్నాయి. అత్యంత కీలకమైన ప్రతిపాదిత ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందంపై మోదీ%–%వాన్స్ భేటీలో ముందడుగు పడుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. చర్చల్లో భారత్ తరఫున ప్రధాని మోదీతోపాటు విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్త్రీ, అమెరికాలో భారత రాయబారి వినయ్ మోహన్ క్వాత్రా పాల్గొంటారని తెలిసింది. అమెరికా తరఫున వాన్స్‌తోపాటు ఐదుగురు సీనియర్ అధికారులు హాజరవుతారని సమాచారం.

**జైపూర్, ఆగ్రా సందర్శన**

ఢిల్లీకి చేరుకున్న తర్వాత వాన్స్, ఉషా దంపతులు ప్రఖ్యాత స్వామినారాయణ్ అక్షర్‌ధామ్ ఆలయాన్ని దర్శించుకోనున్నారు. భారతీయ సంప్రదాయ హస్తకళాకృతులు విక్రయించే మార్కెట్‌ను సందర్శిస్తారు. ఐటీసీ మౌర్య షెరటాన్ హోటల్‌లో బస చేయబోతున్నారు. సోమవారం రాత్రి వారు రాజస్తాన్ రాజధాని జైపూర్‌కు చేరుకుంటారు. రామ్‌భాగ్ ప్యాలెస్‌లో బస చేస్తారు. మంగళవారం అమేర్(అంబర్) కోటతోపాటు రాజస్తాన్‌లోని ప్రఖ్యాత కట్టడాలను సందర్శిస్తారు. సాయంత్రం జైపూర్‌లోని రాజస్తాన్ ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఓ కార్యక్రమంలో వాన్స్ ప్రసంగిస్తారు. ట్రంప్ పాలనలో భారత్%–%అమెరికా సంబంధాలపై ఆయన అభిప్రాయాలు వెల్లడిస్తారని సమాచారం. బుధవారం వాన్స్ దంపతులు ఉత్తరప్రదేశ్‌లోని ఆగ్రాలో చరిత్రాత్మక కట్టడం తాజ్‌మహల్‌ను సందర్శించబోతున్నారు. సాయంత్రం మళ్లీ జైపూర్‌కు తిరిగివెళ్తారు. వాన్స్ కుటుంబం జైపూర్ నుంచి గురువారం అమెరికాకు పయనమవుతుంది

## విశ్రాంత డీజీపీ దారుణ హత్య

యశవంతపుర: కర్ణాటకలో సంచలనం చోటుచేసుకుంది. విశ్రాంత డీజీపీ ఓం ప్రకాశ్ (68) అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఆదివారం బెంగళూరులోని హెచ్ఎస్ఆర్ లేఔట్ పోలీసుస్టేషన్ పరిధిలోని నివాసంలో ఆయన కత్తి పోట్లకు గురయ్యారు. శనివారం రాత్రి ఘటన జరగ్గా ఆదివారం ఉదయం బయటపడింది. ప్రకాశ్ భార్య పల్లవి ఈ విషయం బంధువులకు తెలపగా, వారు పోలీసులకు సమాచారం అందించారు. వారొచ్చి చూడగా మూడంతస్తుల నివాసం గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఓ గదిలో ఓం ప్రకాశ్ రక్తపు మడుగులో విగతజీవిగా కనిపించారు. ఆయన శరీరంపై అనేక కత్తి గాట్లున్నాయి. కత్తితో పాటు ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఘటనకు సంబంధించిన ఆయన భార్య పల్లవితోపాటు కుమార్తెను పోలీసులు ప్రశ్నిస్తున్నారు. విషయం తెల్సిన సీనియర్ పోలీసు అధికారులు ఆయన నివాసానికి తరలివచ్చారు. ఓం ప్రకాశ్ దంపతుల మధ్య కొంతకాలంగా ఆర్థిక సంబంధమైన గొడవలు జరుగుతున్నట్లు తెలిసింది. తనకు దగ్గరి వారి నుంచే ప్రాణహాని ఉన్నట్లు ప్రకాశ్ ఇటీవల కొందరు సన్నిహితులతో ఆందోళన వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. ఘటనకు ప్రకాశ్‌కు సన్నిహితులైన కుటుంబసభ్యులే కారణమై ఉంటారని పోలీసులు అనుమానిస్తున్నారు. ఆయన కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేపట్టామని పోలీసులు తెలిపారు.

## జమ్ముకశ్మీర్‌లో క్లౌడ్ బరస్ట్.. వరద బీభత్సంతో భయానక వాతావరణం

శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. క్లౌడ్ బరస్ట్ కారణంగా కుండపోత వర్షం కురిసింది. రెండు రోజులుగా ఆగకుండా కురుస్తున్న కుండపోత వానల కారణంగా భారీగా కొండచరియలు విరిగిపడుతున్నాయి. వర్షాల కారణంగా ఇప్పటి వరకు ముగ్గురు మృతిచెందగా.. సుమారు 100 మందిని సహాయక బృందాలు కాపాడాయి. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. వివరాల ప్రకారం.. జమ్ముకశ్మీర్‌లో భారీ వర్షాలు భీభత్సం సృష్టిస్తున్నాయి. ఎడతెరిపిలేని వర్షాల కారణంగా రాంబన్ జిల్లాలో దాదాపు 40 ఇళ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయి. కొండ చరియలు విరిగి పడడంతో ప్రధాన మార్గాల్లో రాకపోకలు నిలిచిపోయాయి. బాగ్నా గ్రామంలో ఇల్లు కూలిపోవడంతో ముగ్గురు మరణించారని సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాంబన్ కుల్బీర్ సింగ్ ధృవీకరించారు. మృతులను మొహమ్మద్ అకిబ్ (14), మొహమ్మద్ సాకిబ్ (9), మోహన్ సింగ్ (75) గా గుర్తించారు.



## మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది: సీఎం చంద్రబాబు

మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ–యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద–ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్ధ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో యువకుడు మృతి

మేడ్చల్ జిల్లా: కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో విషాదం చోటుచేసుకుంది. రాంపల్లి దాయరలో క్రికెట్ ఆడుతూ క్రికెట్ గ్రౌండ్‌లోనే ఓ యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. క్రికెట్ ఆడుతూ గ్రౌండ్‌లోనే కుప్పకూలిపోయాడు. మృతుడిని ఓల్డ్ బోయినపల్లి చెందిన ప్రణీత్(32)గా గుర్తించారు. మృతుడి కుటుంబంలో విషాదం నెలకొంది. గత వారం రోజుల క్రితం కూడా రాజన్న సిరిసిల్ల జిల్లా వెంకట్రావుపేట గ్రామానికి చెందిన ప్రశాంత్ అనే యువకుడు గుండెపోటుతో మృతి చెందాడు. కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్న ప్రశాంత్‌కు శనివారం ఫిట్స్ రావడంతో అంబులెన్స్‌లో సిరిసిల్లలోని జిల్లా ఆస్పత్రికి తరలించారు. అక్కడే చికిత్స పొందుతున్న ప్రశాంత్ గుండెపోటుకు గురై మృతిచెందాడు. ఇటీవలే కొన్నిరోజుల క్రితం...గుజరాత్‌లో ఓ ఎనిమిదేళ్ల బాలిక తరగతి గది కారిడార్‌లో ఒక్కసారిగా గుండెపోటు రావడంతో విగతజీవిలా కిందకు వాలిపోవడం స్కూల్ సీసీటీవీలో రికార్డయింది. కాగా, ఈ మధ్యకాలంలో గుండెపోటుతో హఠాత్ మరణాలు పెరిగిపోతున్నాయి. చిన్నా%–%పెద్దా, పురుషులు–మహిళలు, ధనవంతుడు–పేదవాడు అనే తారతమ్యాలు, వయసు తేడాలు లేకుండా ఏడెనిమిదేళ్ల లోపు చిన్న పిల్లలు మొదలు 18%–%25 ఏళ్ల మధ్య యువజనులు, శారీరకంగా ధృడంగా ఉండే రాజకీయవేత్తలు, కసరత్తులు చేసి ఫిట్‌గా ఉండే క్రీడాకారులు, అప్పటిదాకా ఎలాంటి గుండెజబ్బు ఆనవాళ్లు లేనివారు కూడా అకస్మాత్తుగా వచ్చే హార్ట్ ఎటాక్, కార్డియక్ ఫెయిల్యూర్లతో నేలకొరుగుతున్నారు.

## టీజీఎస్ ఆర్టీసీలో తొలిసారి పూర్తిస్థాయి నియామకాలు

కసరత్తు ప్రారంభించింది. దాదాపు ఐదు వేల ఖాళీల భర్తీకి ప్రతిపాదించింది. కానీ ప్రభుత్వం 3,038 పోస్టులకే అనుమతి ఇచ్చింది. అయితే తాము నియామక పరీక్షలకు రూపొందించుకున్న కేలండర్ ఆధారంగానే ఆర్టీసీలో పోస్టుల భర్తీ కూడా ఉంటుందని ఆయా సంస్థలు ప్రకటించాయి. దీంతో వెంటనే నియామకాలు చేపట్టేందుకు అవకాశం లేకుండా పోయింది. ఇంతలో ఎస్సీ వర్గీకరణ అంశం తెరపైకి రావటంతో, అది తేలిన తర్వాతే నియామకాలుంటాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఇటీవల ఎస్సీ వర్గీకరణ జరిగి, రోస్టర్ పాయింట్లపై స్పష్టత రావడంతో ఖాళీల భర్తీకి రంగం సిద్ధమైంది. కీలకమైన డ్రైవర్ల ఎంపిక ప్రక్రియ పోలీసు రిక్రూట్‌మెంట్ బోర్డు చూడనుంది. మరో రెండు నెలల్లో ప్రక్రియ మొదలవుతుందని, నాలుగు నెలల్లో కొత్త డ్రైవర్లు అందుబాటులోకి వస్తారని సంస్థ ఆశాభావం వ్యక్తం చేస్తోంది. జోనల్ పోస్టులు, రీజియన్ పోస్టుల వారీగా ఖాళీలు, రోస్టర్ పాయింట్లను సూచిస్తూ ఆర్టీసీ సంబంధిత బోర్డులకు వివరాలు అందజేయాల్సి ఉంది. బోర్డులు అడగ్గానే వాటిని అందించేందుకు ఏర్పాట్లు చేస్తోంది.

**అప్పటి వరకు ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లతో..**

ప్రస్తుతం ఆర్టీసీలో 1,600 డ్రైవర్‌పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దీంతో ఉన్న డ్రైవర్లపై తీవ్ర పనిభారం పెరిగింది. డబుల్ డ్యూటీలు చేయాల్సి వస్తోంది. దీంతో 1,500 మంది ఔట్‌సోర్సింగ్ డ్రైవర్లను విధుల్లోకి తీసుకునేందుకు సంస్థ ఇటీవల నోటిఫికేషన్ జారీ చేసింది. మ్యాన్‌పవర్ సప్లయిర్స్ సంస్థల నుంచి మంచి స్పందన వచ్చింది. ఇప్పుడు ఎంపిక చేసిన డ్రైవర్లకు శిక్షణ ఇస్తున్నారు. వీరిని మూడు నెలల పాటు కొనసాగిస్తామని ఒప్పందంలో సంస్థ పేర్కొంది. తాజాగా రెగ్యులర్ డ్రైవర్ల నియామకం వరకు వీరిని కొనసాగించాలని నిర్ణయించింది. ఇలా తాత్కాలిక పద్ధతిలో ఎంపికైన వారు, రెగ్యులర్ నియామకాల కోసం కూడా దరఖాస్తు చేసుకునే వెసులుబాటు ఉంది. వీరు శిక్షణ పొంది ఉన్నందున, రెగ్యులర్ నియామకాల్లో వీరికి ఆయా బోర్డులు ప్రాధాన్యం ఇచ్చే వీలుందని అధికారులు చెబుతున్నారు.

**త్వరలో భర్తీ ప్రక్రియ**

తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభు త్వం వచ్చిన తర్వాత యువత ఉపాధికి పెద్దపీట వేస్తూ 60 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం. ఇప్పుడు తెలంగాణ ఆర్టీసీలో తొలి సారి భర్తీ ప్రక్రియ చేపడుతున్నాం. 3,038 ఖాళీలను నియామక బోర్డుల ద్వారా భర్తీ చేయనున్నాం. ఇందుకోసం ఆయా బోర్డులు నియామక క్యాలెండర్‌ను సిద్ధం చేసుకున్నాయి. వాటి ప్రకారం వీలైనంత త్వరలో భర్తీ ప్రక్రియ జరుగుతుంది.

**-రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

## కేసీఆర్ మళ్లీ సీఎం కావడం చారిత్రక అవసరం

మండిపడ్డారు. 'మొన్నటి ఎన్నికల్లో ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ. మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. స్వరాష్ట్రాన్ని సాధించిన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్నా అనుకుంటే అది వారి అజ్ఞానం. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆనాడు ఆరోగ్యశ్రీ పథకం తెచ్చి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. చంద్రబాబు ఐటీ రంగాన్ని అభివృద్ధి చేశారు. దండయాత్రలు చేసిన రాజులు కూడా ఆనవాళ్లు లేకుండా చేస్తామని చెప్పరు'అని కేటీఆర్ అన్నారు. 'దేశంలో మత పిచ్చి లేపడం తప్ప బీజేపీ చేసిందేమీ లేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుందని అన్నారు. 'మత పిచ్చి మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట! 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నారట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు? రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందూ, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా? తెలంగాణకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండూ శత్రువులే'అని కేటీఆర్ విమర్శించారు. హైడ్రా పేరుతో ప్రభుత్వం పేదల ఇళ్లపైకి బుల్డోజర్లు నడిపిస్తోందని కేటీఆర్ విమర్శించారు. 'హైడ్రాతో ఆస్తులు కాపాడుతాం అంటున్నారు. చెరువు ఎఫ్‌టీఎల్‌లో ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పట్నం మహేందర్‌రెడ్డి, కేవీపీ రామచంద్రర్‌రావు, సీఎం సోదరుడు తిరుపతి రెడ్డి ఇళ్లను మాత్రం ముట్టరు. అల్కగా దొరికే గరీబోని పైకి బుల్డోజర్లు పంపుతున్నారు. రైతుబంధు, తులం బంగారం, రుణమాఫీ, స్కూటీలకు పైసల్లేవు కానీ.. మూసీకి మాత్రం లక్షన్నర కోట్లు ఇస్తారట'అని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు.



## యలమంచి ఉదయ్ కిరణ్ ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర లేబర్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకులు నల్ల సంజీవ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని యలమంచి ఉదయ్ కిరణ్ మరియు టీమ్ సభ్యులు .మియాపూర్‌లో కేక్ కట్ చేసి శాలువా తో సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సునీతారెడ్డి, కెవి రావు, రాంచందర్, విజయ్ ముధిరాజ్, అశోక్ గౌడ్, భరత్, వెంకటేశ్వరరావు, కృష్ణ, జి.కృష్ణ, సాంబశివరావు, శ్రీనివాసులు, సత్యమూర్తి, సతీష్, శ్రీరామ్, వంశీ, సుబ్బా రాయుడు, సుబ్బారెడ్డి, వీరభద్రరావు, సత్యారెడ్డి, మన్నేపల్లి రాంబాబు, రవిలకుమార్ తండా సభ్యులు కే. శరత్, వంశీ, వినోద్, ప్రణో ఛాయెన్, ప్రణో చౌదరి, శరత్, వంశీ, వినోద్, వినోద్ సి. శివ, ధర్మ, భార్గవ్, అభిజిత్, రాజేష్, బాలు, వంశీ, భార్గవ్, రాజేష్, బాలు, మధు, నాని పాల్గొన్నారు.



# అకాల వర్షం..తీవ్ర పంట నష్టం

**- వందలాది ఎకరాల్లో నేలవాలిన వరిపైరు**

**- రైతులని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి**

**- ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్**

కల్వకుర్తి ఏప్రిల్ 20 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆదివారం కురిసిన అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల రైతుల పంటలను నష్టపోయారని, వీరిని ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలని ఊర్కొండ మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ఆదివారం నాడు ఈదురు గాలిల వల్ల మొక్కజొన్న, వరీ పంట, అమ్మకానికి సిద్ధంగా ఉన్న పంటలు వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతుల కష్టం ఆవిరైందన్నారు. తడిసిన మొక్కజొన్న, వరి పంట, మిరప, ఆరబెట్టేందుకు కుటుంబ సభ్యులంతా కష్టపడ్డ సాధ్యం కాని పరిస్థితి చేతికొచ్చిన పంట మొత్తం నాశనం అవడంతో రైతులు అప్పుల ఊభిలో కూరుకుపోయారన్నారు. బ్యాంకులు, ప్రయివేటు వ్యక్తుల వద్ద తెచ్చిన అప్పులను ఎలా తీర్చాలని రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారన్నారు. తక్షణం వ్యవసాయ అధికారులు గ్రామాల్లో పర్యటించి నష్టపోయిన పంట వివరాలను సేకరించి ప్రభుత్వానికి పంపాలన్నారు. వెంటనే నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు లక్ష్మారెడ్డి, మండల అధ్యక్షులు రాజేందర్ గౌడ్, మండల జనరల్ సెక్రటరీ బ్రహ్మాచారి, మండల ఉపాధ్యక్షులు శివ, సీనియర్ నాయకులు ధర్మేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## డాక్టర్ విజయ్ రెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 20

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద శ్రీ వెంకటేశ్వర ఆర్థోఅండ్ జనరల్ హాస్పిటల్ (ముంబాయి హాస్పిటల్) జగిత్యాల ఆధ్వర్యంలో డాక్టర్ టీ.విజయరెడ్డి ఎముకల వైద్యులు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి సుమారు 100 మంది రోగులను పరీక్షించి ఆరోగ్య సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజామాజీ సర్పంచ్ జక్కుల చంద్రశేఖర్, తాజమాజి రాయకల్ మండల వైస్ ప్రెసిడెంట్ మహేశ్వర రావు, పాక్స్ చైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, గుర్రం మహేందర్ గౌడ్, మంగలారపు లక్ష్మినారాయణ, గ్రామ వైద్యులు జలందర్, ప్రసాద్, రాజేశం, మండల కాంగ్రెస్ నాయకులు మహిపాల్ రెడ్డి , రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ఘనంగా ప్రత్యేక పల్లకి సేవ

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఏప్రిల్ 20

ఆదివారం రోజు సప్తమి తిథి వస్తే దానిని భాను సప్తమి అంటారు. భాను సప్తమి చాలా దివ్యమైన రోజు. ఈరోజు సూర్యునికి సంబంధించిన పర్వదినం. ఈ రోజు గొప్ప యోగవంతమైనదిగా భావిస్తారు. ఈ రోజు చేసే స్నానం, దానం, జపం, హెూమం లక్ష రెట్ల ఫలితం ఇస్తుందని శాస్త్రాలు చెబుతున్నాయి. ఈ రోజున ఆవుపాలతో చేసిన పరమాన్నం సూర్య దేవుడికి నివేదన చేస్తారు. నవగ్రహాలకు అధిపతి సూర్యభగవానుడు. ఆయన అనుగ్రహం ఉంటే ఎవరికైనా అసాధ్యమైనది అంటూ ఏదీ ఉండదు. సుర్యారాధనతో విద్యా, వ్యాపారాభివృద్ధి జరుగుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగం లభిస్తుంది. అవివాహితులకు వివాహమవుతుంది. సంతానం కలుగుతుంది. మనఃశ్శాంతి లభిస్తుంది. ఆమిషం మధుపానం చ యః కరోతి రవేర్దినే సప్త జన్మ భవేద్రోగీ జన్మ కర్మ దరిద్రతా స్త్రీ తైల మధు మాంసాని హస్త్యజేత్తు రవేర్దినే న వ్యాధి శోక దారిద్ర్యం సూర్య లోకం స గచ్ఛతి. ఇంతటి పర్వదినం పురస్కరించుకొని జగిత్యాల పట్టణం లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయములో ప్రత్యేక పల్లకి సేవ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమములో ఫౌండర్ అండ్ ఛైర్మెన్ డాక్టర్ వడ్ల గట్ట రాజన్న, ఆర్గనైజింగ్ సెక్రేటరి వొడ్నాల శ్రీనివాస్, ధర్మకర్త భారతాల రాజసాగర్ పెద్ది శ్రీనివాస్, శ్రీధర్, శశిభూషణ్, నాగేశ్వర్, రమేష్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# 1/2005 ఆక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నోషనల్ సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలి

**ఆర్.యు.పి.పి.టి రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్.**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 20రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు తెలంగాణ నిజామాబాదు జిల్లా శాఖ పక్షాన జిల్లా కేంద్రంలో న్యూ అంబేద్కర్ భవన్ లో రాష్ట్ర శాఖ అధ్యక్షులు యం. డి. అబ్దుల్లా అధ్యక్షతన నిర్వహించిన ప్రభుత్వానికి కృతజ్ఞతా సభ లో జగిత్యాల జిల్లా నుండి రాష్ట్ర శాఖకు ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, దండే రాజేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద సత్యనారాయణ లను నిజామాబాదు జిల్లా విద్యాశాఖాధికారి పి అశోక్ చేతుల మీదుగా ఘనంగా శాలువాతో సత్కరించి జ్ఞాపికలను ప్రదానం చేసారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ సహాధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ 1/2005 అక్ట్ రద్దు చేసి భాషోపాధ్యాయులకు నియామకం తేది నుండి నోషనల్ గానైనా సర్వీస్ ప్రొటెక్షన్ కల్పించాలని, 24 సంవత్సరాల సర్వీసు పూర్తి అయిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు గెజిటెడ్ హెూదా కల్పించాలని, ప్రాథమిక పాఠశాల ల్లో హిందీని ప్రవేశపెట్టి తెలుగు హిందీ పండితులను నియమించాలని, మిగిలిన భాషాపండితులందరికి పదోన్నతులు కల్పించాలని, 60% పి.ఆర్.సి ని ప్రటించి, పెండింగ్ డి.ఎ. లను విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి గుళ్ళపల్లి క్రాంతి కృష్ణ, రాష్ట్ర కోశాధికారి నాగుల బిక్షపతి, నిజామాబాదు జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు జమీల్, రమణాచారీ, ఘనపురం దేవేందర్, గంట్యాల ప్రసాద్, నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగాలలో ఉచిత మెగా వైద్య శిబిరం విజయవంతం

**స.హ. చట్టం రక్షణ సమితి - 2005 ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం**

**ప్రజలకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసిన డాక్టర్లు**

**అభినందించిన జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్**





లింగాల ఏప్రిల్ 20 వార్త మిర్రర్ :మారుమూల గిరిజన ప్రజలకు మెరుగైన విశేష సేవలు అందించాలన్న సంకల్పంతో ఇంత చక్కటి కార్యక్రమాన్ని నిర్వహించిన సమాచార హక్కు చట్టం రక్షణ సమితి – 2005, ఏగుర్ హాస్పిటల్స్ జడ్చర్ల వారిని నాగర్ కర్నూలు జిల్లా గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ అన్నారు. ఆదివారం నాడు నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం లింగాల మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి –2005 వారు ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జడ్చర్ల ఏగూర్ హాస్పటల్ సారధ్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా గ్రంథాలయ చైర్మన్, సొసైటీ న్యాయవాది గంగాపురం రాజేందర్ హాజరయ్యారు. ఈ శిబిరంలో పరిసర ప్రాంత ప్రజలకు అనేక రకాల పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో దాదాపుగా 300 మంది మండల కేంద్ర పరిసర ప్రాంత ప్రజలు ఈ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గ్రంధాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతంలో ఇలాంటి ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించడం గొప్ప విషయం అని ఇలాంటి శిబిరాన్ని పేద ప్రజల ఆరోగ్య రీత్యా ఆలోచించి ఏర్పాటు చేయడం అభినందనీయమని వారన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం ఎవరైనా మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదు అని వారన్నారు. సమాచార హక్కు చట్టం రక్షణ సమితి వారు ఆహ్వానించి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నారని వారు అన్నారు. అనంతరం ఈ శిబిరాన్ని నిర్వహించిన రక్షణ సమితి సభ్యులను డాక్టర్లను శాలువాలతో సత్కరించి మెమొంటోళ్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు చట్టం రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొర్ర కిషన్ నాయక్, ఉపాధ్యక్షులు లక్ష్మయ్య ప్రధాన కార్యదర్శి ఎం.డి అజీమ్ కార్యదర్శి పగిడిమర్రి యాదగిరి కోశాధికారి జి.ఆనంద్ కార్యవర్గ సభ్యులు ప్రకాష్ శ్రీకాంత్ గుప్తా డాక్టర్ బాలు డాక్టర్ జిలాని డాక్టర్ హిదిరిస్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో మియాపూర్ ఆర్బీఆర్ కాంప్లెక్స్ లో చలివేంద్రం ఏర్పాటు



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :మియపూర్ డివిజన్ పరిధిలోని ఆర్.బి.ఆర్ కాంప్లెక్స్ నందు యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ మరియు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ .సమాజం కోసం,సామాజిక సేవలో ఎల్లప్పుడూ యలమంచి ఉదయ్ కిరణ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు ముందుంటారని కొనియాడారు.అనంతరం ట్రస్ట్ చైర్మన్ యలమంచి ఉదయ్ కిరణ్ బండి రమేష్ ని మరియు జగదీశ్వర్ గౌడ్ ని శాలువాతో సన్మానించారు.సమాజంలో అన్ని వర్గాల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని ట్రస్ట్ ఆధ్వర్యంలో అనేక హితకార్యాలు నిర్వహించారు, చలివేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బుక్స్, జియోమెట్రీ బాక్స్ పంపిణీ,వృద్ధాశ్రమాలు, అనాథ ఆశ్రమాలకు ఆహార మరియు ఫలాల పంపిణీ,వికలాంగులకు స్పెషల్ ఆర్టికల్స్, ఉచిత మెడికల్ క్యాంపులు, జిహెచ్ఎంసి కార్మికులకు అన్నదాన కార్యక్రమాలు,ఉచిత కంటి పరీక్షలు, మందుల పంపిణీ,మహిళా దినోత్సవ వేడుకల్లో మహిళల సన్మానాలు,యువత కోసం స్పోర్ట్స్ కిట్ల పంపిణీ మరియు పోటీల నిర్వహణ,పేద విద్యార్థుల ఫీజు సహాయం,గ్రేస్ ఆర్ఫనేజ్ వారికి అన్నదానం ,ఉచిత మందుల పంపిణీ,పండ్లు పంపిణీ వంటి చాలా కార్యక్రమాలు నిర్వహించాం అని గుర్తుచేశారు..ఇలాగే ముస్ముందు మరిన్ని కార్యక్రమాలు కూడా చేపడతామని తెలిపారు .సామాజిక కార్యక్రమాలతో పాటు పార్టీ కార్యక్రమాలు సైతం చాలా చురుకుగా పాల్గొంటున్నారని యలమంచి ఉదయ్ కిరణ్ ని అభినందించారు.ఈ సందర్భంగా యలమంచి ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.చలివేంద్రం కి సహకరించిన రబీఆర్ యాజమాన్యం భాస్కర్ గౌడ్,శేఖర్ మరియు రెసిడెంట్స్ అందరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ఓం ప్రకాష్ గౌడ్, వీరేంద్ర గౌడ్, నల్లా సంజీవ్ రెడ్డి, సునీతారెడ్డి, రోజా, భాస్కర్ గౌడ్, బీఎస్ఎన్ కిరణ్ యాదవ్, గోపరాజు శ్రీనివాస్, మన్నెపల్లి సాంబశివరావు, శేఖర్, కేవీ రావు, రాంచందర్, విజయ్ ముధిరాజ్, అశోక్ గౌడ్, భరత్, వెంకటేశ్వరరావు, కృష్ణ, జి. కృష్ణ, సాంబశివరావు, శ్రీనివాసులు, సత్యమూర్తి, సతీష్, శ్రీరామ్, వంశీ, సుబ్బా రాయుడు, సుబ్బా రెడ్డి, వీరబద్రరావు, సత్య రెడ్డి, మన్నెపల్లి సమాశివరావు, రవి కుమార్, రాంబాబు, శ్రీకాంత్, యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు శరత్, వంశీ, వినోద్, ప్రణో చాయెన్, ప్రణో చౌదరి, శరత్, వంశీ, వినోద్, వినోద్ సి. శివ, ధర్మ, భార్గవ్, అభిజిత్, రాజేష్, బాలు, వంశీ, భార్గవ్, రాజేష్, బాలు, మధు, నాని తదితరులు పాల్గొన్నారు,యలమంచి ఉదయ్ కిరణ్ టీమ్ సభ్యులు,కార్యకర్తలు,ప్రజలు,యువకులు తదితరులు పాల్గొన్నారు..



## మిత్రుడికి వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు

**30వ వివాహ వార్షికోత్సవాన్ని చేరుకోవడం దంపతుల జీవితంలో ఒక గొప్ప మైలురాయి**

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి నల్లగొండ జిల్లా వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏలే భాస్కర్ –భాగ్యలక్ష్మి ల 30వ వివాహ వార్షికోత్సవ సందర్భంగా తన స్నేహితులు ఏలే భాస్కర్ కి పట్టు కండువాతో సత్కరించి. 30వ వసంతాల వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మిత్రుడు సూధం శేఖర్ సాగర్ మాట్లాడుతూ 30వ వివాహ వార్షికోత్సవాన్ని చేరుకోవడం దంపతుల జీవితంలో ఒక గొప్ప మైలురాయి అని. ఇది మూడుశతాబ్దాల ప్రేమ, నిబంధత,మరియు భాగ్యస్వామ్య అనుభవాలను సూచిస్తుందని అన్నారు, వార్త మిర్రర్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ మాట్లాడుతూ మన జీవితంలో ఏర్పడే అనేక బంధాల లో ముఖ్యమైనది వివాహ బంధం. ఇద్దరూ వ్యక్తులు వివాహం అనే బంధంతో ఏకమై తద్వారా వారు ఒక కుటుంబాన్ని సమాజానికి అందివ్వడం అనేది చాలా గొప్ప అంశం. అందుకే వివాహ బంధం పై మనసుకు ఉన్న నమ్మకం రోజురోజుకీ క్రమంగా పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మిత్రులు అక్కనపల్లి వీరయ్య, కల్లెట్ల నర్సింగ్ సాగర్, చెన్నప్ప తదితర మిత్రులు పాల్గొన్నారు



**ఏపీ సీఎం చంద్రబాబు నాయడు**

## బర్డే సందర్భంగా వివిధ సేవా కార్యక్రమాలు చేపట్టిన టిడిపి శ్రేణులు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20... తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జన్మదిన సందర్భంగా ఆదివారం సికింద్రాబాద్ నామాలాగుండులోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో తెదేపా సీతఫల్మండి డివిజన్ అధ్యక్షుడు జి.వి క్రిష్ణ ఆధ్వర్యంలో తెదేపా సికింద్రాబాద్ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా సీతాఫలమండిలోని అమన్ వేదిక, రెయిన్ బో అనాధ పిల్లల ఆశ్రయంలో 100 మంది పిల్లలతో కేక్ కట్ చేసి పిల్లలందరికీ పంచిపెట్టారు.అనంతరం వారందరికీ ఘనంగా ప్రత్యేక భోజనాలతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పరిటాల విజయ్ కుమార్, గరిగే ప్రవీణ్, చిరంజీవిరాజు, సుదర్శన్ రెడ్డి, పిట్ల శంకర్ ముదిరాజ్, చందర్ ముదిరాజ్, వెంకటస్వామి, నాయుడు, టెంట్ హౌస్ శంకర్, నరేంద్ర, చంద్రమోహన్, పుప్పాల విజయ్ కుమార్, రాహుల్, సీనియర్ నాయకురాళ్లు శేషిరేఖ, సరస్వతి, సాయి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టరేట్ అవార్డు కు ఎంపికైన కాయితి శంకర్

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 20



జగిత్యాల జిల్లా రాయికల్ పట్టనానికి చెందిన కాయితి శంకర్ కు లండన్ లోని మెక్సికో టొలాసా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డుకు ఎంపికచేసినట్లు యూనివర్సిటీ అధికారులు ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. కాయితి శంకర్ పాత్రికేయునిగా, అంబేద్కర్ వాదిగా సమాజం లోని బడుగు, బలహీన వర్గాల ప్రజలను చైతన్యం చేసేందుకు రాజ్యాంగ పరిరక్షణ కోసం, ఉపాధి హామీ కార్మికులు, అసంఘటిత రంగ కార్మికుల హక్కుల కోసం, కుల వివక్షలకు వ్యతిరేకంగా గత 10 సంవత్సరాలుగా నిరంతరం జగిత్యాల జిల్లా తో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అనేక పోరాటాలు చేసినందుకు గాను ఈ అవార్డు ప్రదానం చేయునున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డును మహారాష్ట్ర నాసిక్ లో ఏప్రిల్ 27 తేదిన ప్రదానం చేయునున్నట్లు తెలిపారు. కాయితి శంకర్ కు డాక్టరేట్ అవార్డు రావడం పట్ల సమతా సైనిక్ ధళ్ నాయకులు మెట్టు దాస్, ఉయ్యాల శోభన్, కోట శంకర్, నరేందర్ రాయికల్ అంబేద్కర్ సంఘం నాయకులు చెంగలి గంగాధర్,బాపురపు నర్సయ్య,గుర్రం రత్నాకర్ ,చింతకుంట సాయికుమార్,మాల మహానాడు నాయకులు కొంఢ్ర గంగాధర్,దామెర రాజయ్య బలిజ రాజారెడ్డి, చింతకుంట గంగాధర్,బొల్లం విజయ్ , మద్దెల నారాయణ,సంకె మహేష్,బిట్ల ప్రకాష్ ,అంబేద్కర్ సంఘాల నాయకులు నర్సాపురం రవీందర్,నక్క విజయ్ ,ప్రమోద్ ,కట్కూరి మల్లేశం పేట భాస్కర్ మరియు రాయికల్ ప్రెస్ క్లబ్అధ్యక్ష కార్యదర్శి, ప్రెస్ క్లబ్ జేఎసి నాయకులు బిజెపి నాయకుడు చిలుక మర్రి మదిన్ మోహన్ తదితరులు అభినందించారు. ఈ అవార్డు రావడానికి సహకరించిన సంజయ్ బోధి కస్తూరే, ఇండియా కో ఆర్డినేటర్ రమేష్, బిగాన్ కోర్ డా.కట్ట బొమ్మన్ కి కాయితి శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.



## ఇటిక్యాల ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట.

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఏప్రిల్ 20 జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల గ్రామంలో ఆదివారం రోజున గౌడ సంఘం ఆధ్వర్యంలో ఎల్లమ్మ దేవాలయంలో పుట్ట ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు... మహిళాలు పరమాన్నం ను నైవేద్యంగా వండుకొని, బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్ల మధ్య, పురవీధుల గుండా వెళ్లి ఎల్లమ్మ తల్లికి మా పిల్లలు మా కుటుంబాలు బాగుండాలని మొక్కుకొని కొబ్బరికాయలు కొట్టి, ఒడి బియ్యం పోసి, కుడుకలు, కనుములు సమర్పించారు.. అనంతరం అందరికీ తీర్థప్రసాదాలు అందజేశారు..పుట్ట ఎల్లమ్మ విగ్రహ దాత ఉత్కం సాయ గౌడ్–రాధ దంపతులకు గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలిపారు.. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మరిపెల్లి లక్ష్మణ్ గౌడ్, ఉపాధ్యక్షులు కోటగిరి రాజేశం గౌడ్, క్యాషియర్ అనుపురం రాజా రమేష్ గౌడ్, కార్యవర్గ సభ్యులు, గౌడ సంఘం సభ్యులు, మహిళలు, నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## స్నేహితుని కూతురి వివాహ వేడుకకు హాజరైన - బాల్య స్నేహితులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి

సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ మొగుదాల వెంకటేష్ గౌడ్– పద్మ దంపతుల కుమార్తె గీతశ్రీ ( ఝాన్సీ)– రవితేజ గౌడ్ వివాహ వేడుకలు జైహింద్ ఫంక్షన్ హాల్ లో వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన, మొగుదాల వెంకటేష్ మిత్ర బృందం సూరపల్లి సత్యనారాయణ, తండ నరసింహ గౌడ్, కల్లట్ల నర్సింగ్ సాగర్, సత్యనారాయణ, జక్కడి నర్సిరెడ్డి,వీరమల్ల వెంకటేష్, ప్రతాప్, అడ్వకేట్ లింగం, సఫియా, ఎస్ రమేష్, మల్లేష్, ఎస్.కె అక్షరఫ్ తదితరులు మిత్రు డు మొగదాల వెంకటేష్ కుమారుడి వివాహానికి హాజరయ్యారు







## మాదిగల కు మంచి జరగాలని కొలనుపాక

## ఆదిజాంబవ మఠంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన తాళ్ళ అజయ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20 ...ఎస్సీ వర్గీకరణ రెండు తెలుగు రాష్ట్రాల్లో అమలు జరగడం వల్ల మాదిగల భవిష్యత్తులో అంతా మంచి జరగాలని సామాజిక తెలంగాణ స్టూడెంట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు తాళ్ల అజయ్ కొలనుపాక లోని ఆది జాంబవ మఠాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా తాళ్ల అజయ్ మాట్లాడుతూ మాదిగలు సామాజిక,ఆర్థిక, రాజకీయ, వ్యాపార రంగాల్లో అభివృద్ధి దిశగా ముందుకు నడవాలని మాదిగల త్యాగ గుణంతో, సమాజంపై ప్రేమతో అనేక అవకాశాలను వదులుకున్నారని సమాజం అక్కున చేర్చుకోవాలని కోరారు,ప్రభుత్వాలు వివక్షత పాటించకుండా అవకాశాల్లో ప్రాతినిధ్యం కల్పించి ప్రోత్సహించాలని కోరారు.ఎస్సీ కులాలు సోదరభావంతో మెలుగుతూ సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులు అవ్వాలని తెలిపారు.న్యాయమైన ఎస్సీ వర్గీకరణ కు సహకరించిన సుప్రీంకోర్టు,కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలకు, ఉద్యమ నాయకులకు, సహకరించిన సమాజానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఓ.యూ విద్యార్థి నాయకులు పరుశురాం, సుధాకర్ పాల్గొన్నారు.

## ఓయూ లో చంద్రబాబు నాయుడు బర్త్ డే సందర్భంగా తల సేమియా చిన్నారులకు రక్తదానం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20 ...ఉస్మానియా విశ్వవిద్యాలయం లో ఆర్ట్స్ కళాశాల ఎదుట ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు 75వ,పుట్టినరోజు సందర్భంగా సిబిఎన్ ఫ్యాన్స్ అసోసియేషన్ , స్కూల్ ఆఫ్ సిబిఎన్ ఆధ్వర్యంలో,ఓయూ పీహెచ్డీ స్టూడెంట్ జాతీయ అధ్యక్షుడు తలారి.శ్రీనివాసరావు " తలసెమియా " చిన్నారులకు రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు 4 సార్లు సీఎం గా,3 సార్లు ప్రతిపక్ష నేతగా తెలుగుదేశం పార్టీని గత 40 సంవత్సరాలుగా బలోపేతం చేయడంలో ఆయన కృషి, చొరవ, శ్రమ ఎనలేనిదన్నారు. దేశంలో 3 ప్రధానులు నియామకం లో ఆయన రాజనీతి గొప్పదని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో హైదరాబాద్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు, అభివృద్ధి లో అయన దూరదృష్టి చాలా గొప్పదన్నారు. 75 ఏళ్ల లో వయస్సులో ఫిట్ నెస్ కి కేరాఫ్ అని, టీడీపీ ని గడిల నుండి గల్లీల్లోకి పాలన తీసుకు వచ్చిన జన్మభూమి సృష్టికర్త అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సిబిఎన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా 21 మంది విద్యార్థులు రక్తదానం చేశారు.వారికి సర్టిఫికెట్స్ అందజేశారు. ఆదివారం రాత్రి సంబురాలు..గత రాత్రి పూట ఓయూ ఆర్ట్స్ కళాశాల వద్ద కేక్ కట్ చేసి బాణ సంచా పేల్చి సంబురాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలోతలసేమియా అండ్ సికిల్ సెల్ సొసైటీ ఉపాధ్యక్షులు రత్నవాలి, క్యాంప్



ఇంచార్జ్ వంశీ,పవన్ తో పాటుగావేమూరి నరేష్, మురళీ, నాగరాజు, వినయ్, సతీష్ ,గోపి , వర ప్రసాద్, వినయ్, వికాస్ ,అభిలష్ ,అభిలాష్, కళ్యాణ్, రాజ్ కుమార్, రాము,మహేష్ , విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్‌ను బాధ్యతాయుతంగా ఉపయోగించాలి : ఎస్‌సీసీఎల్ సీఎమ్‌డీ బలరాం

### ప్రజాసంబంధాల దినోత్సవం సందర్భంగా కీలకోపన్యాసం చేసిన మహీంద్ర యూనివర్సిటీ డీన్ ప్రొఫెసర్ శశి

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20... విప్లవాత్మకమైన ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ సాంకేతిక మన దైనందిక జీవితంలో ప్రతి అంశాన్ని ప్రభావితం చేస్తున్న తరుణంలో ప్రజలు దీన్ని బాధ్యతాయుతంగా వినియోగించడంతో పాటు నైతికత విలువలను పాటించడం కూడా నేర్చుకోవాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్. బలరామ్ అన్నారు. ఆయన జాతీయ ప్రజాసంబంధాల దినోత్సవం సందర్భంగా పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ చాప్టర్ వారిచే తెలుగు యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన పబ్లిక్ రిలేషన్స్ అండ్ కార్పొరేట్ కమ్యునికేషన్స్ ప్రొఫెషనల్స్ కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరై ప్రసంగించారు.ఈ సంవత్సరం ప్రజా సంబంధాల దినోత్సవం సందర్భంగా ఆర్టిఫిషియల్ ఇంటలీజెన్స్ బాధ్యతలు : ప్రజాసంబంధాల పాత్ర అనే అంశంపై బలరామ్ మాట్లాడుతూ మనమిప్పుడు కొత్తగా ఏఐ యుగంలోకి ప్రవేశించడం లేదు. ఇప్పటికే అందులో పూర్తిగా మునిగిపోయాం. విస్తృతమైన ఇంటర్నెట్ ప్రభావం ప్రపంచాన్ని కుదించింది. దీన్ని ఎంపిక చేసుకోవాలా వద్ద అనేది కాకుండా ఇప్పుడది మనుగడకు అవసరంగా మారింది. ఇది మనకు అనేక అవకాశాలను సృష్టించింది. వాస్తవంగా ఏఐని తట్టుకొని నిలబడేలా మనం రూపుదిద్దు కోవాలి. ఎస్ఎస్‌సీల్ సంస్థకు లాభాలను తెచ్చిపెట్టే కార్మికులు, సిబ్బంది, అధికారులు సంయుక్త భాగాస్వమ్యంతో చేపడుతున్న పలు వినూత్న కార్యక్రమాలను, చర్యలను బలరామ్ ఈ సమావేశంలో తెలియజేశారు. మహీంద్ర యూనివర్సిటీ డిజిటల్ మీడియా అండ్ కమ్యుని కేషన్స్ విభాగం డీన్ ప్రొఫెసర్ శశిధర్ నంజుందయ సమావేశంలో కీలకోపన్యాసం చేస్తూ ఐఏ వినియోగంలో నైతికతపై ప్రస్తావించారు. సాంకేతికత సమాచారాన్ని నియంత్రిస్తుందా లేదా




సమాచారం సాంకేతికతను నియంత్రిస్తుందా. ఐఏలో నైతికతను ఎలా నియంత్రించాలి. ఎలా పాటించాలి. ప్రజలపై మనకున్న నమ్మకాన్ని కోల్పోకుండా మనం ఏఐని ఎలా సమర్థవంతంగా వినియోగించుకోవాలి వంటి పలు అంశాలపై ఆయన ప్రసంగించారు. ప్రొఫెసర్ శశిధర్ ప్రజా సంబంధాలు మరియు కమ్యునికేషన్ల వ్యూహాత్మకంగా చేపడుతున్న అధ్యయనాలు, పరిశోధనల పై చర్చించారు.సమావేశానికి పీఆర్ఎస్ఐ మాజీ జాతీయ ఉపాధ్యక్షులు కృష్ణ బాజీ అధ్యక్షత వహించగా, పీఆర్ఎస్ఐ ఎస్‌సీ సభ్యులు మోహన్ రావు అధ్యక్షులు డా.అజిత్ పాతక్ ఈ సందర్భంగా ఇచ్చిన సందేశాన్ని తెలియజేశారు. పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఎస్.రాము, కార్యదర్శి డాక్టర్ కె.యాదగిరి అతిథులను సత్కరించారు.



## వైద్యుల సంఘం మహాసభ కరపత్రం ఆవిష్కరణ

## వైద్యుల మహాసభను విజయవంతం చేయండి

సంస్థాన్ నారాయణపూర్ ఏప్రిల్ 20 :( వార్త మిర్రర్ ) నారాయణపురం

యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో 8 వ వార్షికోత్సవ మహాసభ వాల్ పోస్టర్ పత్రికను గ్రామీణ వైద్యులు ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున భువనగిరిలోనీ ఎం.ఎన్.ఆర్ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైద్యుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కాటేపల్లి వెంకటేష్ గౌడ్, మండల అధ్యక్షులు ఎర్రోళ్ల లింగస్వామి, గౌరవా ఆధ్యక్షులు శికిలమెట్ల వెంకటేశం, జిల్లా ఈసీ నెంబర్ లక్ష్మణ్, ఉపాధ్యక్షులు బి. సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి శ్రీను చారి, కోశాధికారి రాము, అజయ్ కుమార్,హరిప్రసాద్, కిరణ్ కుమార్, శివాజీ, సైదా, లింగస్వామి, కొత్త మహేష్,జె.లింగస్వామి తదితరులు పాల్గొన్నారు



## తార్నాక డివిజన్లో ఘనంగా

## చంద్రబాబు నాయుడు జన్మదిన వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20 ....తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 75వ పుట్టిన రోజు సందర్భంగా తెలుగుదేశం పార్టీ సికింద్రాబాద్ నియోజకవర్గం తార్నాక డివిజన్ అధ్యక్షులు గండికోట విజయ్ కుమార్ ఆధ్వర్యంలో తార్నాక డివిజన్ వివిధ ప్రాంతాలలో కేక్ కట్ చేసి , మజ్జిగ పాకెట్లు , పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,జి.గిరిబాబు,సురేష్,జిఎం.రమేష్,శివ,రాజేష్,శ్రీను గుణ,గోవింద్,గణేష్, మలెష్ ,నితీష్,ధనుష్, సంతోష్,కెవిన్ , తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగాగండికోట విజయ్ కుమార్ మాట్లాడుతూబారత రాజకీయ చరిత్రకు వన్నె తెచ్చిన పాలనతో... సమసమాజ మానవత్వపు భావనలతో... వెనుకడుగు వేయని పోరాటపటిమతో, సాధించేవరకు విరామం ప్రకటించని కార్యదక్షతతో... కోట్లాది మందికి స్ఫూర్తినిచ్చే అధినేత, తెలుగు వెలుగు నారా చంద్రబాబు నాయుడు కు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నామని పేర్కొన్నారు.




## యూసీమస్ అబాకస్ తార్నాక

## ప్రాంచైజీ ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఏప్రిల్ 20 : విద్యార్థుల్లో ఉన్న ప్రతిభ, నైపుణ్యం వెలికి తీయడానికి డ్రాయింగ్ పోటీలు ఎంతో దోహదపడతాయని ముఖ్య అతిథి విశ్వ చైతన్య జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ సుధీర్ రెడ్డి, అతిథి యూసీమస్ అబాకస్ రాష్ట్ర ప్రాంచైజీ చైతన్య, తార్నాక ప్రాంచైజీ పి. శోభారాణి పేర్కొన్నారు. యూసీమస్ అబాకస్ తార్నాక ప్రాంచైజీ ఆధ్వర్యంలో హెూల్ బ్రెయిన్ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు డ్రాయింగ్ పోటీలు తార్నాకలోని విశ్వ చైతన్య కాలేజీ లో నిర్వహించారు. స్థానికంగా ఉన్న పాఠశాలల నుండి ఐదు సంవత్సరాల నుండి 13 సంవత్సరాల వయసు గల విద్యార్థులకు ఈ డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. పోటీలలో వందకు పైగా విద్యార్థులు పాల్గొన్నారు. డ్రాయింగ్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెమెంటోలతో పాటు పాల్గొన్న విద్యార్థులందరికీ మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ యుసిమస్ అబాకస్ తార్నాక ప్రాంచైజీ ఆధ్వర్యంలో సమ్మర్ బ్యాచ్ ను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. అబాకస్ నేర్చుకోవడం ద్వారా విద్యార్థులకు మ్యాథమెటిక్స్ లో మెరుగైన ఫలితాలు సాధిస్తారని తెలిపారు. ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని ఇన్సూరెన్స్ వల్ల ఉపయోగాలు గురించి పేరెంట్స్ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ హైదరాబాద్ జిల్లా కోఆర్డినేటర్ శివకుమార్, ఎస్బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ బిజినెస్ మేనేజర్ శ్రీకాంత్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మీ పాత క్రెడిట్ కార్డు లేదా బ్యాంక్ ఖాతాను మూసివేస్తున్నారా? ముందు ఇవి తెలుసుకోండి

చాలా బ్యాంకులు ఇప్పుడు పొదుపు ఖాతాలను తెరవడానికి మంచి ఆఫర్లను అందిస్తున్నాయి. ఆ ఆఫర్లకు ఆకర్షితులై మీరు కొత్త సేవింగ్స్ బ్యాంకు ఖాతాలను తెరుస్తారు. మీరు మీ పాత బ్యాంక్ ఖాతాను ఉపయోగించడం మానేస్తారు. లేదా మీరు కొత్త ఉద్యోగం ప్రారంభించినప్పుడు బ్యాంకు ఖాతాను ఏర్పాటు చేసుకోవచ్చు. మీరు ఇప్పటికీ పాత బ్యాంకు ఖాతాను మూసివేయవచ్చు. అయితే, మీరు సంవత్సరాలుగా ఉపయోగిస్తున్న బ్యాంక్ ఖాతా, క్రెడిట్ కార్డును మూసివేసే ముందు ఒకటికి రెండుసార్లు ఆలోచించండి. మీ క్రెడిట్ చరిత్ర కొద్దిగా తగ్గిపోవచ్చు. దీని వల్ల మీ క్రెడిట్ స్కోర్‌కు స్వల్ప ఆటంకం ఏర్పడవచ్చు.పాత ఖాతాను మూసివేయడంలో సమస్య ఏమిటి?మీరు వివిధ బ్యాంకుల నుండి ఎన్ని రుణాలు తీసుకున్నా, అవన్నీ మీ పాన్ నంబర్‌తో అనుసంధానించబడి ఉంటాయి. అందువలన మీ రుణ తిరిగి చెల్లించే ప్రవర్తన కాలక్రమేణా స్థిరంగా ఉంటుంది. అయితే మీరు బ్యాంక్ ఖాతాను లేదా క్రెడిట్ కార్డును శాశ్వతంగా మూసివేస్తే, మీ క్రెడిట్ చరిత్ర కుదించవచ్చు. ముఖ్యంగా మీరు చాలా సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్న క్రెడిట్ కార్డును వీలైనంత వరకు ఉంచుకోవడానికి ప్రయత్నించండి. వార్షిక రుసుము చాలా ఎక్కువగా ఉందని మీరు అనుకుంటే, బ్యాంకుతో మాట్లాడి వార్షిక రుసుములో తగ్గింపును అభ్యర్థించండి. మీ పాత క్రెడిట్ కార్డును వీలైనంత ఎక్కువగా ఉపయోగించడం కొనసాగించడానికి ప్రాధాన్యత ఇవ్వండి. మీరు ఇలా చేసినప్పుడు మీ క్రెడిట్ చరిత్ర చాలా ఉంటుంది. మీరు రుణం కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు బ్యాంకులు మీపై ఎక్కువ నమ్మకం ఉంచుతాయి. తక్కువ వడ్డీ రేటుతో ఎక్కువ రుణ మొత్తాన్ని పొందే అవకాశం ఉంది. మీరు మీ క్రెడిట్ కార్డుపై పూర్తి క్రెడిట్ పరిమితిని ఉపయోగిస్తుంటే, మీరు అదనపు కార్డులను పొందాలి. మీ అన్ని క్రెడిట్ కార్డులపై మొత్తం క్రెడిట్ పరిమితిలో 30 శాతం కంటే ఎక్కువ ఖర్చు చేయకుండా చూసుకోండి. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుస్తుంది. మీకు నాలుగు లేదా ఐదు క్రెడిట్ కార్డులు ఉంటే, వీలైతే వాటన్నింటినీ యాక్టివ్‌గా ఉంచండి. అయితే, వాటిని పరిమిత పరిమాణంలో వాడండి. అలాగే అన్ని క్రెడిట్ కార్డ్ బిల్లులను సకాలంలో చెల్లించండి. ఇది మీ క్రెడిట్ స్కోర్‌ను మెరుగుపరుస్తుంది.

# రష్మిక కోసమే స్పెషల్ సాంగ్

నేను గ్రైడ్ చేస్తా.. నేను గ్రైడ్ చేస్తా అంటూ కళ్లముందు సూపర్ సక్సెస్ ఊరిస్తుంటే, ఎవరైనా వద్దంటారా? చూసీ చూడనట్టు ఊరుకుంటారా? నేర్చుకోవడానికి.. ఫాలో కావడానికి నేను రెడీ అంటూ ముందడుగేస్తారా? మిగిలిన వాళ్ల సంగతేమోగానీ... మురుగదాస్ మాత్రం ఈ విషయంలో ఒన్ స్టెప్ ఫార్వర్డ్ ఉన్నట్టే అనిపిస్తోంది. ఇంతకీ ఆయన ఏం చేశారు? అదీ సంగతి. రష్మికలో డ్యాన్సింగ్ టాలెంట్ ఇంత ఉందా? అని ఏ సినిమాకు ఆ సినిమా.. ఏ పాటకు ఆ పాట ఆశ్చర్యపరుస్తూనే ఉన్నాయి. సరిగ్గా దాన్నే అర్థం చేసుకున్నారు మురుగదాస్. ఇప్పుడు తాను చేస్తున్న సికందర్‌లోనూ ఆ విషయాన్నే హైలైట్ చేసేయాలని ఫిక్సయ్యారు. కెమెరా ముందు రష్మిక ఉంటే.. అటూ ఇటూ చూడటం ఎందుకనుకున్నారేమో.. ఆమె మీద సాంగ్స్ గట్టిగానే ప్లాన్ చేశారు. మామూలుగానే బాలీవుడ్‌లో పాటల చిత్రీకరణ గ్రాండ్‌గా ఉంటుంది. అందులోనూ ఇప్పుడు సికందర్ విషయంలో మరింత ప్రెస్టీజియస్‌గానే తీసుకున్నారనే విషయం ఇట్టే అర్థమైపోతోంది. ఈద్ కానుకగా సికందర్‌ని రిలీజ్ చేస్తున్నారు మురుగదాస్. ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి సన్నాహాలు జరుగుతున్నాయి.






# టాలీవుడ్‌పై ఆశలు పెట్టుకున్న అవికాగోర్

చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ ద్వారా దక్షిణాది ప్రేక్షకులకు ఇష్టమైన నటిగా మారింది అవికా గోర్. బాలనటిగా బుల్లితెరపై సందడి చేసిన ఈ అమ్మడు.. ఇప్పుడు హీరోయిన్‌గా వెండితెరపై అలరిస్తుంది. ఈ అమ్మడి అందాలకు కుర్రాళ్ళు ఫిదా అవుతున్నారు. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. చిన్నారి పెళ్లి కూతురు సీరియల్ తో తెలుగు వారికి బాగా దగ్గరయ్యింది అవికా గోర్. ఆ తర్వాత రాజ్ తరుణ్ నటించిన ఉయ్యాలా జంపాల సినిమాతో హీరోయిన్ గా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. ఇందులో ఆమె నటనకు మంచి మార్కులు పడ్డాయి. సినిమా కూడా హిట్ కావడంతో వరుసగా అవకాశాలు వచ్చాయి. వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలు చేసి మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ ముద్దుగుమ్మ. గత కొద్దిరోజులుగా అవికా గోర్ తెలుగు సినిమాలకు దూరంగా ఉంటుంది. బాలీవుడ్ లో ఎక్కువగా ఫోకస్ పెట్టింది. అక్కడ సినిమాలు, వెబ్ సిరీస్ లు చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది. ఇక ఇప్పుడు తెలుగులో మరోసారి అదృష్టం పరీక్షించుకుంది. అది సాయి కుమార్ హీరోగా షణ్ముఖ అనే సినిమాలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సినిమా శు క్రవారం విడుదలైంది. ఆశించిన స్థాయిలో ఈ సినిమాలో ఆకట్టుకోలేకపోయింది. మరి ఈ సినిమా తర్వాత వరుసగా సినిమాలు చేస్తుందా లేదా అన్నది చూడాలి.

# నిహారిక పాదాలకు ఏమైంది..?

## నిహారిక పోస్ట్ చూసిన నెటిజన్ల ప్రశ్నలు






దాదాపు డజను మంది హీరోలున్న మెగా కాంపౌండ్ నుంచి సోలో హీరోయిన్‌గా వచ్చిన అందాల ముద్దుగుమ్మ నిహారిక. యాంకర్‌గా పరిచయమై ఆ తర్వాత హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులని పలకరించింది. ఒక మనసు చిత్రంతో హీరోయిన్‌గా మారిన నిహారిక ఆ తర్వాత పలు సినిమాలు చేయగా, ఏ ఒక్క సినిమా కూడా మంచి ఫలితాన్ని అందుకోలేకపోయింది. దీంతో నిహారిక హీరోయిన్ గా కాకుండా నిర్మాణ రంగం వైపు వేసి సక్సెస్‌ఫుల్ ప్రొడ్యూసర్‌గా నిలిచారు. మంచి కంటెంట్‌తో , తక్కువ బడ్జెట్‌తో సినిమాలు చేస్తూ హిట్లు కొడుతూ విమర్శల ప్రశంసలు దక్కించుకుంటుంది. నిహారిక ముద్దపప్పు అవకాయ్, నాన్న కూచి, మ్యాడ్ హౌస్ , ఒక చిన్న ఫ్యామిలీ స్టోరీ, హాలో వరల్డ్, బెంచ్ లైఫ్ వంటి వెబ్ సిరీస్‌లు నిర్మించి మంచి అభిరుచి గల నిర్మాతగా పేరు తెచ్చుకుంది. ఇక గత ఏడాది కమిటీ కుర్రోళ్లు అనే సినిమాను నిర్మించారు. రూ. 10 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా రూ. 25 కోట్లు రాబట్టి తొలి ప్రయత్నంలోనే నిహారిక నిర్మాతగా మంచి సక్సెస్ దక్కేలా చేసింది. ఇక ప్రస్తుతం వాట్ ది ఫిష్ అనే సినిమాను నిర్మిస్తున్నారు నిహారిక కొణిదెల. ఇక ఈ అమ్మడు నిర్మాతగా రాణిస్తూనే హీరోయిన్‌గాను మంచి హిట్ కోసం ప్రయత్నిస్తుంది. మలయాళ మూవీ మద్రాస్ కారన్‌లో నిహారిక హీరోయిన్‌గా నటించగా, ఈ చిత్రానికి వాలి మోహన్ దాస్ దర్శకత్వం వహించారు. సినిమాలతో ఎంత బిజీగా ఉన్న నిహారిక సోషల్ మీడియాలో చాలా యాక్టివ్‌గా ఉంటుంది. తనకి సంబంధించిన విషయాలని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా తన ఇన్‌స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. ఇందులో రిజల్ట్ ఆఫ్ గ్రేస్ క్లాస్..థ్యాంక్యూ అంటూ శరన్ జిత్ కౌర్‌ని ట్యాగ్ చేసింది. అలానే తన కాళ్లపై మచ్చలతో ఉన్న పిక్ కూడా షేర్ చేసింది. అంటే నాట్యం నేర్చుకునే క్రమంలో నిహారిక గజ్జలు కట్టుకోవడం వలన తన పాదాలు ఇలా అయినట్టు నిహారిక తన పోస్ట్ ద్వారా వెల్లడించినట్టు అర్థమవుతుంది. ఈ పిక్ చూసిన నెటిజన్స్ జాగ్రత్త, టేక్ కేర్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు.

# బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్స్ చేసిన మెట్రో...

## ప్రభుత్వాన్ని నిలదీసిన అనన్య నాగళ్ల

బెట్టింగ్ యాప్ వివాదం రెండు తెలుగు రాష్ట్రాలను కుదిపేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ విషయంలో సీరియస్ అయిన తెలంగాణ పోలీసులు పలువురిపై కేసు నమోదు చేశారు. కాగా ప్రస్తుతం ఈ కేసుకు సంబంధించి విచారణ కొనసాగుతోంది. ఇదిలావుంటే బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సినీ ప్రముఖులపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్న విషయం తెలిసిందే. నటి అనన్య నాగళ్లను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు సోషల్ మీడియాలో తిట్టడం మొదలుపెట్టారు. అయితే తనపై వస్తున్న విమర్శలపై స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది అనన్య. బెట్టింగ్ యాప్స్ ప్రభుత్వమే ప్రమోట్ చేస్తుంటే మాకేలా తెలుస్తుంది అంటూ ప్రశ్నించింది. ఈ సందర్భంగా హైదరాబాద్ మెట్రో ప్రమోట్ చేస్తున్న వన్ ఎక్స్ బెట్టింగ్ యాప్ ఫొటోను పంచుకుంది. ప్రభుత్వానికి చెందిన సంస్థ (హైదరాబాద్ మెట్రో) బెట్టింగ్ యాప్‌ను ప్రమోట్ చేస్తుంటే అవి చట్టవిరుద్ధంగా ప్రమోట్ చేయబడుతున్నాయని మనం ఎలా తెలుసుకోవాలి అంటూ అనన్య ఇన్‌స్టాలో రాసుకొచ్చింది. మరోవైపు తాను బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసినందుకు క్షమాపణలు తెలిపింది అనన్య. ‘దయచేసి నన్ను క్షమించండి. నేను తెలిసి తప్పు చేయలేదు. అందరూ టాప్ సెలబ్రిటీలు చేస్తున్నారు కాబట్టి తప్పు కాదని అనుకున్నాను. ఇప్పటినుంచి చాలా జాగ్రత్తగా బాధ్యతగా ఉంటాను. మళ్లీ ఇలాంటి పొరపాటు జరగకుండా చూస్తాను. అప్పట్లో ఆలోచన లేకుండా, అవగాహన లేని స్థితిలో ఈ పని చేశాను. ఒక వీడియో స్టోరీ పోస్ట్ చేసినందుకు వాళ్లు రూ.1,20,000 చెల్లించారు. అప్పుడు నేను దాన్ని కేవలం గేమింగ్ యాప్‌గా, ఒక సాధారణ యాడ్‌గా మాత్రమే చూశాను. కానీ అది బెట్టింగ్ యాప్ అని, దీని వెనుక ఇన్ని సమస్యలు ఉంటాయని అప్పట్లో



# పెద్దమ్మతల్లిని దర్శించుకున్న స్టార్ నటుడు శివరాజ్‌కుమార్

కన్నడ చక్రవర్తి, స్టార్ నటుడు శివరాజ్ కుమార్ హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నాడు. తన సతీమణితో కలిసి నేడు ఉదయం పెద్దమ్మ తల్లి ఆలయానికి చేరుకున్న శివరాజ్‌కుమార్ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ సిబ్బంది ఆయనకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఇక శివరాజ్ కుమార్‌ని చూసిన అభిమానులు ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ఎగబడ్డారు. ఇటీవల క్యాన్సర్ నుంచి కోలుకున్న శివన్న మళ్లీ సినిమా షూటింగ్‌లలో పాల్గొంటున్నాడు. ప్రస్తుతం ఆయన రామ్ చరణ్ నటిస్తున్న ‘ఆర్‌సీ 16’ ప్రాజెక్ట్‌లో కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ హైదరాబాద్‌లో శరవేగంగా జరుపుకుంటుంది. ఈ సినిమాకు బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తుండగా.. స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో ఈ సినిమా తెరకెక్కుతుంది. జాన్వీ కపూర్ ఇందులో కథనాయికగా నటిస్తుండగా.. ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నాడు.



